జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం 04-04-2025 | పేజీలు: 6

## నేడు మంత్రి తుమ్మల పర్యటన



**భద్రాచలం, ఏప్రిల్ 3(ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం నాడు భద్రాచలంలో పర్యటిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు సుభాష్ నగర్ కూనవరం రోడ్డులో కొత్తగా నిర్మాణం చేపడుతున్న కరకట్ట పనులను పర్యవేక్షిస్తారని, ఉదయం 10:30 కు మిథిలా స్టేడియంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం, పట్టాభిషేకం సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా వివిధ శాఖల అధికారులతో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం మరియు పట్టాభిషేకం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహిస్తారని, సంబంధిత అధికారులు వారికి అప్పగించిన పనులకు సంబంధించిన పూర్తిస్థాయి నివేదికలతో ఈ సమావేశమునకు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

# గుర్తుకొస్తున్నాయి...!

- ఆకట్టుకుంటోన్న అడవి బిడ్డల ఆచారాలు
- అపురూపం జీవన విధానం
- సజీవ సంస్కృతి ఏ ట్రైబల్ మ్యూజియం
- భావితరాలకు విలువైన సమాచార వేదిక
- ఐటీడీఏ పీవో రాహుల్ దూరదృష్టి
- అన్నీ హంగులతో ట్రైబల్ మ్యూజియం
- త్వరలో ప్రారంభానికి సిద్ధం



2లో

భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ ఆలోచన ప్రతి విషయంలో డిఫరెంట్ గా ఉంటుంది. ప్రతి పనిలో నూతన తరహా కోరుకుంటారు. ఏదైనా చక్కని ఆలోచన వచ్చిందంటే దాన్ని అమలు చేసే వరకు నిద్రపోరు. ఐటీడీఏ పరిధిలోని వివిధ డిపార్ట్మెంట్ లో ఇప్పటికే నూతన సంస్కరణలు తీసుకొచ్చి సఫలీకృతులైన ఐఏఎస్ రాహుల్ మరో నూతన వరవడికి శ్రీకారం చుట్టారు. అదే భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలో ట్రైబల్ మ్యూజియం. గతంలో కొన్ని కొన్ని సౌకర్యాలతో పరిమితమైన ఈ మ్యూజియం ప్రస్తుతం అన్ని హంగులతో సిద్ధమైంది. చూపర్లను ఆకట్టుకునే విధంగా మారింది. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచారాలు, జీవన విధానం కళ్ళకు కట్టినట్లు ఉట్టిపడేలా ఈ ట్రైబల్ మ్యూజియం కేరాఫ్ గా మారింది



## చకచకా రామయ్య పెళ్లి పనులు

- శరవేగంగా లడ్డూలు, ముత్యాల తలంబ్రాల తయారీ
- నేడు గరుడ ధ్వజపటలేఖనం, గరుడధ్వజాధివాసం



3లో

**భద్రాచలం కల్చరల్ ,ఏప్రిల్ 3(ప్రజాజ్యోతి ):**

భద్రాచల శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీరామనవమి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. మరో రెండు రోజుల్లో శ్రీ సీతారాముల కల్యాణం, మరుసటి రోజు

## వర్షంతో శ్రీరామనవమి పనులకు ఆటంకం భక్తుల రాకపై సందేహాలు

**భద్రాచలం,ఏప్రిల్ 3(ప్రజాజ్యోతి ) :**



భద్రాచలం పుణ్యక్షేత్రం లో మార్చి30 నుండి శ్రీరామనవమి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయ్యాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈనెల 6న శ్రీ స్వామి వారి కళ్యాణం, 7 న మహా పట్టాభిషేకం జరగనున్నాయి. కాగా వర్షం ప్రభావంతో బ్రహ్మోత్సవాలకు ఆటంకంగా మారింది. స్వామి వారి కళ్యాణం తిలకించడానికి గురువారం నుండే భక్తుల రాక పెరిగింది. మరో రెండు రోజులు వర్షాలు కురిచే అవకాశం ఉంటుందని అధికారులు పేర్కొనడంతో వచ్చిన భక్తులు కళ్యాణం తిలకుంచకుండానే స్వామి వారి దర్శనం చేసుకుని వెనుతిరిగే పరిస్థితి ఏర్పడింది. గురువారం గాలి దుమ్ము తో కూడిన వర్షం భద్రాచలంలో పడటంతో భక్తులు తలదాచుకునే అవకాశం లేకుండా పోయింది. కళ్యాణానికి సంబంధించిన పనులు కూడా నిలిచి పోవడంతో... ఆ సమయానికి పనులు పూర్తి అయ్యే అవకాశం పై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

# గుర్తుకొస్తున్నాయ్...!

భద్రాచలం ,ఏప్రిల్ 3(ప్రజాజ్యోతి ):

భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ ఆలోచన ప్రతి విషయంలో డిఫరెంట్ గా ఉంటుంది. ప్రతి పనిలో నూతన తరహా కోరుకుంటారు. ఏదైనా చక్కని ఆలోచన వచ్చిందంటే దాన్ని అమలు చేసే వరకు నిద్రపోరు. ఐటీడీఏ పరిధిలోని వివిధ డిపార్ట్మెంట్ లో ఇప్పటికే నూతన సంస్కరణలు తీసుకొచ్చి సఫలీకృతులైన ఐఏఎస్ రాహుల్ మరో నూతన వరవడికి శ్రీకారం చుట్టారు. అదే భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలో ట్రైబల్ మ్యూజియం. గతంలో కొన్ని కొన్ని సౌకర్యాలతో పరిమితమైన ఈ మ్యూజియం ప్రస్తుతం అన్ని హంగులతో సిద్ధమైంది. చూపర్లను ఆకట్టుకునే విధంగా మారింది. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచారాలు, జీవన విధానం కళ్ళకు కట్టినట్లు ఉట్టిపడేలా ఈ ట్రైబల్ మ్యూజియం కేరాఫ్ గా మారింది

**సజీవ సంస్కృతి కేరాఫ్ ట్రైబల్ మ్యూజియం/**

భద్రాచలం ఐటిడిఏ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ట్రైబల్ మ్యూజియం సజీవ సంస్కృతికి నిలయంగా మారింది. గిరిజనుల ఆనాటి ఆచార సాంప్రదాయాలు, జీవన విధానం, పండుగలు, ఉపయోగించిన పనిముట్లు అన్ని సేకరించి ట్రైబల్ మ్యూజియంలో భద్రపరిచారు. తరతరాలుగా వస్తున్న సంస్కృతి సంప్రదాయాలను కళ్ళకు కట్టినట్లు ఈ మ్యూజియంలో ఉన్న వస్తువులు చూపిస్తున్నాయి. ఇవి చూపర్లను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. గిరిజనుల ఇల్లు, వాకిళ్లు, ఎడ్లబండ్లు, వేటకు ఉపయోగించిన వస్తువులు... ఇలా రకరకాలు ఆనాడు గిరిజనులు ఉపయోగించిన వస్తుశాలను ప్రదర్శనగా ఉంచటంతో ఇవి వీక్షకులను ఆలోచింప చేస్తున్నవి. గిరిజనుల వేషధారణ, అలవాట్లు,



కట్టుబాట్లు తరతరాల చిత్రకళ కూడా శోభయామానంగా ఉన్నాయి. ఈ ట్రైబల్ మ్యూజియమును ఐటిడిఏ పిఓ రాహుల్ ఆధునికరించి ప్రస్తుతం అన్ని హంగులతో తీర్చిదిద్దారు. లైఫ్ స్టైల్ రూమ్, ఆర్నమెంట్ రూమ్, ఫెస్టివల్ రూమ్, హంటింగ్ రూమ్, ఇలా ప్రత్యేక రూములో గిరిజనులు వాడిన పరికరాలను ఏర్పాటు చేశారు. ట్రైబల్ మ్యూజియంకు వచ్చే యాత్రికుల కోసం మరిన్ని అద్భుతమైన ఏర్పాట్లు చేశారు. గిరిజనులు ఉపయోగిస్తున్నటువంటి మట్టి ఇల్లు, ట్రెడిషనల్ హౌస్ లు ఏర్పాటు చేసి వాటిని అందంగా తీర్చిదిద్దారు. చిన్నపిల్లల కోసం ప్రత్యేకమైన బోటింగు ఏర్పాటు చేశారు. బీచ్ వాలీబాల్, బాక్స్ క్రికెట్, బ్యాడ్మింటన్, ఆచరి ఇలా రకరకాల ఆటలు ఆడుకునేందుకు మైదానాన్ని ఏర్పాటు చేశారు. గిరిజనుల రుచికరమైన, బలవర్ధకమైన ఆహారాన్ని ఈ ట్రైబల్ మ్యూజియంలో సిద్ధంగా యాత్రికుల కోసం ఉంచుతున్నారు. ఈ తరహా ఫాస్ట్ ఫుడ్ యాత్రకులకు ఎంతగానో సౌకర్యంగా ఉండనుంది. ప్రత్యేక విదలంకరణతో, అడుగడుగు ఆచార వ్యవహారాలు ఉట్టిపడేలా గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను కొనసాగిస్తూ ఆధునిక హంగు లతో ట్రైబల్ మ్యూజియాన్ని సిద్ధపరిచారు. భద్రాచలం ప్రాంతానికి వచ్చే యాత్రికులతో పాటు, భక్తులు కూడా ఈ ట్రైబల్ మ్యూజియాన్ని సందర్శించేలా ఏర్పాటు చేశారు. శ్రీరామనవమి రోజున ఈ ట్రైబల్ మ్యూజియం ప్రారంభించనున్నారు.

# మాజీ ప్రధాని అటల్ బిహార్ వాజపాయ్ శత దినోత్సవా వేడుకల్లో సీనియర్ బీ జే పీ నాయకులకు సన్మాన సభ.



కొత్తగూడెం మున్సిపాలిటీ బస్టాండ్ ఏరియా. ఏప్రిల్ 03, ప్రజాజ్యోతి

భారతీయ జనతా పార్టీ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా వారి హయాంలో పార్టీకి పనిచేసిన సీనియర్ నాయకులకు ఘనంగా సన్మానించిన జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ సీతారాం నాయక్, భారత కిసాన్ మోర్చా నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన సన్మానం సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులైన ఉపేందర్ సింగ్,లక్ష్మి దంపతులు, ఎల్లంకి మురళీమోహన్, సుబ్బారావు, పైడిపాటి రవీందర్ మరియు సీనియర్ నాయకులను సన్మానించడం జరిగింది. తదనంతరం జరిగిన జిల్లా ముఖ్య పార్టీ కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు మండల అధ్యక్షులు, వివిధ మోర్చాల అధ్యక్షులు మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది డాక్టర్ విజయ లక్ష్మి, పాల్గొన్నారు

# ఈత కొలనును ప్రారంభించిన జియం



ఇల్లందు, ఏప్రిల్ 3, ప్రజాజ్యోతి:

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని 24 ఏరియా వైసీఓఏ క్లబ్ లో గల ఈత కొలనును గురువారం ఏరియా జియం వీసం కృష్ణయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యంగా ఉండడానికి మానసిక ఉల్లాసానికి ఈత అనేది చాలా ముఖ్యమని సూచించారు. ఈ కార్యక్రమంలో డిజియం (పర్సనల్) జివి. మోహన్ రావు, డీజియం (సివిల్) రవికుమార్, యంవిటిసి మేనేజర్ మహేష్, సియంఓఏ నుంచి బి. నాగేశ్వరావు, గుర్తింపు సంఘ బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘ ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు, శిక్షకుడు శ్రీకాంత్, మైనార్టీ గురుకుల జూనియర్ కళాశాల పీడీ నజీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.




# అర్హులైన జర్నలిస్టు లకు ఇళ్ల స్థలాల సాధనే ప్రెస్ క్లబ్ ధ్యేయం

**పాల్వంచ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అబ్బురామ్, లెనిన్**

**ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులుగా ఎండి జైనుల్లాబుద్దీన్ గౌరవ సలహాదారులుగా రాళ్ల బండి కృష్ణమూర్తి నియామకం**

కొత్తగూడెం కలెక్టరేట్ ఏప్రిల్ 3 ప్రజాజ్యోతి

గత అనేక సంవత్సరాలు గా పాల్వంచ లో జర్నలిస్ట్ వృత్తి లో ఉంటూ, నివసించేందుకు సరి అయిన నీడ లేని అర్హులైన జర్నలిస్టు సోదరులకు ఇళ్ల స్థలాల సాధనే ధ్యేయం ప్రెస్ క్లబ్ కమిటీ పని చేస్తుందని స్థానిక ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అబ్బురామ్, లెనిన్ అన్నారు. గురువారం భద్రాచలం ప్రధాన రహదారి కి సమీపం లో ఉన్న స్థానిక ప్రెస్ క్లబ్ లో మొదటి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గత నెల 17 న ప్రెస్ క్లబ్ నూతన కమిటీ కోసం నిర్వహించిన ఎన్నికలలో అధ్యక్షులు గా అనుమలగుర్తి అబ్బురామ్ (ఆంధ్ర జ్యోతి), ప్రధాన కార్యదర్శి గా సంగీతం లెనిన్ (ఆంధ్రజ్యోతి), కోశాధికారిగా గాడేపల్లి వీరభద్రం (ప్రజా జ్యోతి), ఉపాధ్యక్షులుగా జగదీష్, సహాయ కార్యదర్శి దారా శ్రీనివాస్ ఎన్నికైన విషయం పాఠకులకు తెలిసిందే. అయితే రెండు నామినేటెడ్ పదవులను భర్తీ చేయాలన్న ఉద్దేశ్యం తో ప్రెస్ క్లబ్ గురువారం అత్యవసర సర్వ సభ్య సమావేశం ఏర్పాటు చేసిపట్టణ సీనియర్ పాత్రికేయు లైన ఎం.డి. జైనుల్లా బుద్దీన్ ను గౌరవ అధ్యక్షులుగా, రాళ్లబండి కృష్ణమూర్తిలను గౌరవ సలహాదారుగా, ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అబ్బు రామ్, లెనిన్ లు ఇతర పాత్రికేయుల కరతాళ ధ్వనుల మధ్య ప్రకటించారు. అనంతరం వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి జర్నలిస్టు కు ఇళ్ల స్థలాలు పొందేలా పోరాటాలను కొనసాగిస్తామన్నారు. ఇళ్ల స్థలాల సాధన కోసం తమ



కమిటీ తీవ్రంగా కృషి చేస్తుందన్నారు. సభ్యులందరి సహకారంతో ప్రెస్ క్లబ్ హుందాతనాన్ని పెంచే విధంగా మంచి కార్యక్రమాలను చేపడుతూ, అందరి సహకారంతో ముందుకు సాగుతామన్నారు. ఇండ్ల స్థలాల తో పాటు ప్రతి జర్నలిస్ట్ కు హెల్త్ కార్డు అందేలా చూస్తామన్నారు. అదే విదంగా అక్రిడేషన్ కార్డు కూడ వచ్చేలా ప్రయత్నిస్తా మన్నారు. కలిసి కట్టుగా ఉంటూ, తమ సమస్యల సాధన కోసం ప్రెస్ క్లబ్ తో పాత్రికేయు లంతా కలిసి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు జగదీష్, సహాయ కార్యదర్శి దారా శ్రీనివాస్, కోశాధికారి వీరభద్రం, సీనియర్ పాత్రికేయులు చంద్ర నరసింహారావు,ఇ రఘు, బాలినేని సత్యనారాయణ, పవన్, రవీందర్, పి పుల్లారావు, సోమేష్, బి నాగేశ్వరరావు, నందిరాజు,బి రమేష్, ఎస్ డి నజీర్, కె మహేష్, ఏ వెంగళరావు, సందీప్, అల్లాడ రమేష్, ఎం ఏ రజాక్, పి వెంకటనారాయణ, అక్బర్, మస్నా శ్రీను, తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన గౌరవ అధ్యక్షులు జైనుల్లా బుద్దీన్, గౌరవ సలహాదారులు కృష్ణమూర్తి లను పలువురు పాత్రికేయులు అభినందించారు.

## జిల్లా జడ్జిని కలిసిన భద్రాచలం బార్ సభ్యులు



**భద్రాచలం టౌన్ ,ఏప్రిల్ 3(ప్రజాజ్యోతి ):**

నూతనంగా ఎన్నికైన భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం ,కార్యవర్గ సభ్యులు కొత్తగూడెం లో జిల్లా జడ్జి వసంత్ పాటిల్ ను వారి ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు.జిల్లా జడ్జి వసంత్ పాటిల్ ను భద్రాచలం లో జరగనున్న శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి కల్యాణానికి రావాల్సింగా బార్ అసోసియేషన్ సభ్యులు ఆహ్వానించారు. నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ సబ్యులకు జిల్లా జడ్జి వసంత్ పాటిల్ అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బార్ వైస్ ప్రెసిడెంట్ సున్నం రమేష్,జనరల్ సెక్రటరీ పూసాల శ్రీనివాస చారి,కోశాధికారి పేరాల నాగరాజు,సంయుక్త కార్యదర్శి శారద పాల్గొన్నారు.

## సమాజంలో పారా లీగల్ వాలంటీర్ల బాధ్యత ఎంతో కీలకం

**పారా లీగల్ వాలంటీర్లతో సమీక్షా సమావేశంలో జి భానుమతి**

**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 3, ప్రజా జ్యోతి**

సమాజంలో పారా లీగల్ వాలంటీర్ల బాధ్యత ఎంతో కీలకమని న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి అన్నారు గురువారం స్థానిక కలెక్టరేట్ ఐ డి ఓ సి కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు, ముందుగా మార్చి నెలకు సంబంధించి పారా లీగల్ వాలంటీర్స్ నిర్వహించిన కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగ న్యాయమూర్తి మాట్లాడుతూ సమాజంలో పారా లీగల్ వాలంటీర్ల బాధ్యత కీలకమని, న్యాయాన్ని మరింత చేరువ చేయడం కోసం తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించాలని తెలిపారు. కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా పిల్లల ఆశ్రమాలు , వృద్ధాశ్రమాలను, మానసిక వికాస కేంద్రాలలో క్లినిక్ ను ఏర్పాటు చేసి పారా లీగల్ వాలీంటర్లు అక్కడ సందర్శించి వారికి ఉన్న సమస్యలను తెలుసుకుంటూ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం పాటుపడాలని అన్నారు. ఏదైనా న్యాయ సంబంధ అంశాలను ఉన్నట్లయితే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కొత్తగూడెం వారి దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు.పారా లీగల్ వాలంటీర్స్ ప్రజలకు వారధిగా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## లారీ ఓనర్స్ యూనియన్ ఆఫీస్ ప్రారంభించిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం

టేకులపల్లి, ఏప్రిల్ 03, ప్రజాజ్యోతి : టేకులపల్లి మండలం చుక్కలబోడు స్టేజి నందు కెటిసి టిప్పర్స్,లారీ ఓనర్స్ యూనియన్ ఆఫీస్ ను ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య ముఖ్య అతిథిగా హాజరై బానసంచాలతో ర్యాలీ ప్రదర్శనలో పాల్గొని యూనియన్ ఆఫీస్ ను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం యూనియన్ సభ్యులు ఎమ్మెల్యే ను, ఇల్లందు డిఎస్పి ఎన్ చంద్రబాబు లను శాలువాతో సన్మానించారు .ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నేలవెల్లి నర్సింహారావు , గౌరవ అధ్యక్షులు కోరం సురేందర్, ఉపాధ్యక్షులు బోడ మంగీలాల్,పోగుల సురేష్ ,యూనియన్ మెంబెర్స్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈదిగణేష్, చిట్టిబాబు,పోషాలు ,రెడ్యానాయక్, బానోత్ రవి,లక్ష్మయ్య, నాయకులు పాల్గొన్నారు.

# నేటి ప్రజా సేవకులు జర్నలిస్టులే

**✦ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి జర్నలిస్టే : చర్ల సీఐ... ఏ రాజువర్మ**

**చర్ల, ఏప్రిల్ 3, ( ప్రజా జ్యోతి)**

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సమస్యల పరిష్కారంలో ముందుండే జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైనదని చర్ల సీఐ ఏ.రాజువర్మ అన్నారు. ఏప్రిల్ లో జిల్లాలో జరిగే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( టి డబ్ల్యూ జె ఎఫ్ ) జిల్లా తృతీయ మహాసభలకు సంబంధించిన పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు.ఈ మేరకు టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్ రెడ్డి నాయకత్వంలో జర్నలిస్టు నాయకులు గురువారం చర్ల సీఐ ని స్థానిక పోలీస్ స్టేషన్ లో కలిసి కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా చర్ల సీఐ ఏ రాజువర్మ టి డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా తృతీయ మహాసభలకు సంబంధించిన పోస్టర్లను చర్ల ఎస్ఐలు ఆర్ నర్సిరెడ్డి, పి కేశవ్ లతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టులు సమాచారాన్ని సేకరించి, ప్రజలకు అందించడంలో, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. అంతేకాకుండా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సమాజ అభివృద్ధికి తోడ్పడుతున్నారని




అన్నారు.జర్నలిస్టులు రాసే వార్తలు నిజరూపంలో ఉండాలని, అప్పుడే ప్రజలకు ఉపయోగపడటంతో పాటు ప్రజలే జర్నలిస్టులను గుర్తించడం జరుగుతుందని, తద్వారా సమాజంలో మంచి గౌరవం లభిస్తుందని తెలిపారు.అంతేకాక సమాజంలో మార్పు తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పూదోట సూరిబాబు, కార్యదర్శి గుండెబోయిన వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి, దండుగుల రవికుమార్,జిల్లా కోశాధికారి దొడ్డి హరినాగవర్మ, జర్నలిస్టు నాయకులు లక్ష్మీకాంత్, తోటమల్ల గోపాలరావు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## చకచకా రామయ్య పెళ్లి పనులు

**మొదటి పేజీ తరువాయి**

పట్టాభిషేక మహొత్సవాలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చివరి దశకు చేరుకున్నాయి. ఇప్పటికే భద్రాచలంలో మూడు దిక్కుల, సారపాక, మోరంపల్లి బంజర్ తో పాటు పలు గ్రామాల్లో భక్తులకు స్వాగత ద్వారాలు ఏర్పాటు చేశారు. కల్యాణం జరగనున్న మిథిలా స్టేడియం, వైకుంఠ ద్వారం, దేవస్థానాలను పంచ రంగులతో తీర్చిదిద్దారు. వీవీఐపీ, వీఐపీ, ఉభయ దాతలు, ఇతర సెక్టార్లలో చలువ పందిళ్ల నిర్మాణం పూర్తికాగా, చాందినీ వస్త్రాలతో అలంకరిస్తున్నారు. దేవస్థానంతోపాటు పట్టణంలో పలు చోట్ల విద్యుత్ దీపాలతో అలంకరణ చేపట్టారు. ఏర్పాట్లపై కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రత్యేక దృష్టి సారించడంతో వివిధ శాఖల అధికారులు అప్రమత్తమయ్యారు. శ్రీరామనవమి ఉత్సవాలకు వచ్చే భక్తుల కోసం దేవస్థానం అధ్వర్యంలో లడ్డూల తయారీ ప్రారంభమైంది. తానీషా కల్యాణ మండపంలోని పైభాగంలో లడ్డూల తయారీ చేపట్టారు. గతేడాది రెండున్నర లక్షల లడ్డూలను తయారు చేయగా, ఈ ఏడాది భక్తుల రాక పెరిగే అవకాశం ఉందని భావిస్తున్న నేపథ్యం లో మూడు లక్షల వరకు లడ్డూలను తయారీకి అధికారు లు సన్నాహాలు చేస్తున్నారు. ఇందుకు తగినట్లుగానే పంపిణీకి సైతం కౌంటర్లను పెంచనున్నారు.వసంత పక్ష ప్రయుక్త నవాహ్నిక శ్రీరామనవమి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారికి సార్వభౌమ వాహన సేవ జరిగింది. యాగశాలలో మండల, కుండ, కలశ తదితర క్రతువులు నిర్వహించారు. ఇక శుక్రవారం గరుడ ధ్వజపట లేఖనం, గరుడధ్వ జాపటావిష్కరణ, గరుడధ్వజాధివాసం తదితర కార్యక్రమాలను ఆలయ అర్చకులు, పండితులు నిర్వహించనున్నారు.సీఆర్ఓ కేంద్రం వెనుక భాగంలో ఉన్న మారుతి సత్రంలో ముత్యాల తలంబ్రాల తయారీ ప్రారంభించారు. గతేడాది రెండున్నర లక్షల ప్యాకెట్లు సిద్ధం చేయగా, డిమాండ్ ను బట్టి ఈసారి మూడు నుంచి మూడున్నర లక్షల ప్యాకెట్లను సిద్ధం చేయాలని అధికారులు భావిస్తున్నారు. భక్తులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు కలిపిన తలంబ్రాలను మిషనరీ సహాయంతో ముత్యాల తలంబ్రాల ప్యాకెట్లను సిద్ధం చేస్తున్నారు.



# రాజీవ్ యువ వికాసంతో ఉపాధి పొందండి : పిఓ రాహుల్



భద్రాచలం, ఏప్రిల్ 3(ప్రజాజ్యోతి ):

తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్డ్ తెగలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాల ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన రాజీవ్ యువ వికాసం పథకం ప్రకటించిందని, ఈ పథకం కింద గిరిజన నిరుద్యోగులకు స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళికలను ఆమోదించడం జరిగిందని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మరియు ఖమ్మం జిల్లాలో ఉన్న అర్హత మరియు ఆసక్తిగల గిరిజన నిరుద్యోగులు https://tgobmmsnew.cgg.gov.in ద్వారా ఆన్లైన్లో దరఖాస్తులు నమోదు చేసి, ఆన్లైన్ ఫారంతో పాటు సంబంధిత పత్రములు జత చేసి ఎంపీడీవో ,మున్సిపల్ కార్యాల యంలో ఈనెల 14వ తేదీ లోపు సమర్పించాలని ఆయన అన్నారు. లేదా రాజీవ్ యువ వికాసం పథకం యొక్క దరఖాస్తు ఫారం ఎంపీడీవో,మున్సిపల్ కార్యాల యంలో అందుబాటులో ఉన్నవని, అట్టి దరఖాస్తు ఫారం ను నింపి సంబంధిత పత్రములను జతచేసి ఏప్రిల్ 14వ తేదీ లోపు సంబంధిత ఎంపీడీవో,మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని అన్నారు. మరిన్ని వివరాల కొరకు మీ పరిధిలోని ఎంపీడీవో,మున్సిపల్ కార్యాలయంలలో సంప్రదించ గలరని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం మరియు ఖమ్మం జిల్లాలోని ఎంపీడీవోలు,మున్సిపల్ అధికారులు రాజీవ్ యువ వికాసం పథకం గురించి గిరిజన నిరుద్యోగ యువకులకు తెలిసేలా మీ మండల పరిధిలో ముమ్మరంగా ప్రచారం జరిగేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన కోరారు.

# ఆధునిక హంగులతో రీడింగ్ రూమ్ నిర్మాణం : పీవో రాహుల్

భద్రాచలం, ఏప్రిల్ 3(ప్రజాజ్యోతి ):



ఉత్సాహవంతులైన నిరుద్యోగులైన యువతీ, యువకులకు డీఎస్సీ ,ఎస్సై, ఇతర గ్రూపులకు సంబంధించిన పుస్తకాలు, పాఠకులు విషయాలంగా కూర్చొని చదువుకోవడానికి అధునాతన హంగులతో రీడింగ్ రూము నిర్మాణం చేపడుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం నాడు భద్రాచలం పట్టణం తాత గుడి సెంటర్లోని గ్రంథాలయమును ఆయన సందర్శించి గ్రంథాలయంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న పాఠకులు చదువుకునే హాలు యొక్క నిర్మాణం పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయంలో చదువుకోవడానికి సరైన పుస్తకాలు అందుబాటులో లేవని, దాతల సహాయంతో ఈ గ్రంథాలయం నడుస్తున్నదని, డీఎస్సీ, ఎస్సై, ఇతర గ్రూపులు ప్రభుత్వం ప్రవేశపెట్టినప్పుడు సరిపడా పుస్తకాలు లేక చాలామంది యువతీ యువకులు ఇబ్బందులు పడుతున్నారని గతంలో యువకులు నా దృష్టికి తీసుకురాగా, గ్రంథాలయానికి విశాలంగా కూర్చొని చదువుకోవడానికి వంద మంది కూర్చొని చదువుకునే విధంగా ఖాళీగా ఉన్న ప్రదేశంలో హాలు నిర్మాణం పనులు జరుగుతున్నాయని, అలాగే మంచినీటి సౌకర్యం, టాయిలెట్లు కూడా నిర్మిస్తామని, చదువుకునే మీటింగ్ హాలులో విద్యుత్ సౌకర్యంతో టేబుల్స్ కుర్చీలు అన్ని సమకూరుస్తున్నామని అన్నారు. ఒక వారం రోజులలో రీడింగ్ రూమ్ నిర్మాణం పూర్తి కావాలని ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, డి హరీష్, టిఏ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.





# మంత్రికి వినతిపత్రం అందజేత

ఇల్లందు, ఏప్రిల్ 3, ప్రజాజ్యోతి:

ఇల్లందు జెకె 5 ఎక్స్టెన్షన్ ఓపెన్ కాస్ట్ విస్తరణ ప్రాజెక్టులో భూములు, ఇండ్లు కోల్పోతున్న వారికి 2013 భూ నిర్వాసిత పునరావాస చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని కోరుతూ ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో అఖిలపక్ష నేతలు గురువారం ఖమ్మంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలిసి వినతి పత్రం అందజేశారు. ఇల్లందు జెకె 5 ఎక్స్టెన్షన్ ఓపెన్ కాస్ట్ పూసపల్లి, విజయలక్ష్మీ నగర్, తిలక్ నగర్, 21 ప్రాంతాల్లో నిర్వాసితులుగా మారుతున్న ప్రజలకు జెకె 5 ఓసిలో ఇచ్చిన విధంగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని కోరారు. గతంలో ఇచ్చిన విదంగానే ప్యాకేజీ యధావిధిగా కొనసాగించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారని నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ పూనెం సురేందర్, విజయలక్ష్మి నగర్ మాజీ సర్పంచ్ పూనెం కవిత, అఖిల పక్ష నేతలు అబ్దుల్ నబి, వెన్నంపల్లి శ్రీనివాస్, ఎట్టి హరికృష్ణ, క్లింట్ రోచ్, సదరం మహేష్, దనసరి రాజు, వడ్డేపల్లి సురేష్, సదరం రాజు, సూరజ్ మౌర్య, వట్టం రాజు, బండి సతీష్, ఉబ్బని ఈశ్వర్, హరిసింగ్, కనకయ్య, పోకల రాధ, కళ్యాణి, ఎట్టి శ్రీలత, పూనెం రాంబాయి మనోజ్ సాహు, మాదాసు రమేశ్, జమున, అడ్వకేట్ సూర్ణపాక సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అన్నపురెడ్డిపల్లి మండలంలో పలు కార్యక్రమంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె....

అన్నపరెడ్డి పల్లి ఏప్రిల్ 3( ప్రజా జ్యోతి)

అన్నపురెడ్డిపల్లి మండలం పెంట్లం గ్రామంలో రాచకుంట రవి కుమార్తె నిశ్చయతాంబూలాల వేడుకలో పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. పెద్దిరెడ్డిగూడెంలో కాకా వీరస్వామి, వెంకటరమణ దంపతులకు కుమారుడు నాగరాజు - పవిత్ర ల వివాహ వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. అదే గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మరణించిన కుంజా వీరమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొని నివాళి అర్పించారు. అనంతరం మిడియం లక్ష్మి అనారోగ్యంతో మరణించిగా వారి భౌతికకాయాన్ని సందర్శించి పుష్పాంజలి ఘటించి వారి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు.అన్నపురెడ్డిపల్లి మండలకేంద్రంలో శివాలయ ప్రధాన అర్చకులు సత్యనారాయణ చార్యులు నాన్న దశదిన కర్మలలో పాల్గొని సంతాపం వెలిబుచ్చారు. యర్రగుంట తాలుక్ దార్ బంజర గ్రామంలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరిగి రెండు ఇళ్లతో పాటుగా గౌస్ పాషా అగ్నికి ఆహుతై మరణించిగా ప్రమాద స్థలాన్ని సందర్శించి కుటుంబసభ్యులను ఓదార్చి ప్రభుత్వ పరంగా అన్నివిధాలా ఆదుకుంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.





# విద్యార్థులపై అక్రమ లాఠీచార్జీలు, అరెస్టులు ఖండిస్తున్నాం

**-హెచ్సీయూ భూములు కాపాడాలి**

**-బీఆర్ఎస్ విద్యార్థి యువజన సంఘాల డిమాండ్**

భద్రాచలం టౌన్,ఏప్రిల్ 3(ప్రజాజ్యోతి):

గత మూడు రోజులుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో రేవంత్ రెడ్డి సర్కారు అక్రమంగా విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తూ లాఠీచార్జి చేస్తూ ఏదో ఒకవిధంగా భూములు లాక్కోవాలని ప్రయత్నం చేస్తుందని, భూములు కాపాడటంతో పాటు మూగజీవాల రోధన అర్థం చేసుకోవాలని బీఆర్ఎస్ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో భద్రాచలంలో గురువారం నిరసన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా హెచ్సీయూ విద్యార్థులకు అన్నివర్గాల ప్రజల మద్ధతు ఉందని, రేవంత్ సర్కార్ ఈ చర్యలను మానుకోకపోతే భారీ మూల్యం చెల్లించకతప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు కొలిపాక శివ, నియోజకవర్గ నాయకులు కీసరి యువరాజు, యూత్ నాయకులు ఆకోజు పృధ్వీ, జాగు సాయిరాం, గొల్ల గణేష్, రోహిత్, పాషా తదితరులు పాల్గొన్నారు.

# సూర్యపేట డీఎస్పీ పార్థసారథిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నూతనకల్ ( క్రైమ్ మిర్రర్)

సూర్యాపేట నూతన డిఎస్పీగా పదవీ బాధ్యతలు స్వీకరించిన పార్థసారధిని గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈనాటి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధ జిల్లా కాంగ్రెస్ నాయకులు దరిపెల్లి వీరన్న మండల కాంగ్రెస్ నాయకులు అనంతుల శ్రీను,గుణగంటి వెంకన్న,కనకటి పల్ల వెంకన్న మండల ప్రధానకార్యదర్శిలు ఇరుగు కిరణ్, బంటు బద్రీ రామాలయం చైర్మన్ రామచందర్ రావు మిర్యాల గ్రామ కాంగ్రెస్ నాయకులు వేల్పుల వెంకటమల్లు యాదవ్ పాల్గొన్నారు.

# ప్రమాద బీమా ని సద్వినియోగం చేసుకోవాలి






**పోస్టల్ ఎస్ పి వీరభద్ర స్వామి**

కొత్తగూడెం కలెక్టరేట్ ఏప్రిల్ 3 ప్రజా జ్యోతి

ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకు ద్వారా అమలవుతున్న ప్రమాద బీమా సౌకర్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ ఎస్ పి వీరభద్ర స్వామి ప్రజలను కోరారు. గురువారం స్టానిక సబ్ పోస్ట్ ఆఫీస్ లో నిర్వహించిన పోస్టాఫీసు పథకాల అవగాహన సదస్సులో పోస్టల్ ఎస్పీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ క్షణం ఒక యుగం గా కదుపుతున్న ప్రస్తుత రోజులలో వివిధ రకాల ప్రమాదాల ద్వారా కుటుంబ బాధ్యులు మరణించినట్లు అయితే, ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడానికి పోస్ట్ ఆఫీస్ లో అమలవుతున్న ప్రమాద బీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంవత్సరానికి కేవలం 520 రూపాయలతో 10 లక్షల బీమా సౌకర్యం, 749 రూపాయలతో 15 లక్షల రూపాయల బీమా సౌకర్యాన్ని పొందవచ్చునన్నారు. అనంతరం ములకలపల్లి గ్రామానికి చెందిన భాస్కరని రామరాజు బైక్ యాక్సిడెంట్ లో చనిపోగా, ఆ కుటుంబానికి పది లక్షల రూపాయల చెక్కును ఎస్పీ అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా పోస్టల్ ఎస్పీ వీరభద్ర స్వామి, పాల్వంచ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ మాలోత్ వీరన్న, ఇండియన్ పోస్ట్ పేమెంట్ బ్యాంక్ తెలంగాణ సర్కిల్ చీఫ్ మేనేజర్ భాస్కర్ నాయక్, ఖమ్మం బ్రాంచ్ సీనియర్ మేనేజర్ రాజేష్, బ్రాంచి మేనేజర్ జగదీష్, ములకలపల్లి సబ్ పోస్ట్ మాస్టర్ కిరణ్ కుమార్, పాల్వంచ సబ్ పోస్ట్ మాస్టర్ రూబిన్ మెయిల్, ఓర్సిల్ దుర్గాప్రసాద్, బ్రాంచి పోస్టుమాస్టర్ బండి ఎల్లారావుల తో పాటు పాల్వంచ, ములకలపల్లి సబ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలోని గ్రామీణ తపాల ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త బిజెపికి పునరంకితం కావాలి

**దివంగత ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి జయంతి ఉత్సవాలు**

**పార్టీకి శ్రమించిన సీనియర్ నాయకులను ఘనంగా సన్మానించిన బిజెపి జిల్లా అధ్యక్షులు**

కొత్తగూడెం ఏప్రిల్ 3 ప్రజా జ్యోతి



భారతీయ జనతా పార్టీ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా వారి హయాంలో పార్టీకి పనిచేసిన సీనియర్ నాయకులకు ఘనంగా సన్మానించిన జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ సీతారాం నాయక్, భారత కిసాన్ మోర్చా నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన సన్మానం సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులైన ఉపేందర్ సింగ్,లక్ష్మి దంపతులు, ఎల్లంకి మురళీమోహన్,సుబ్బారావు, పైడిపాటి రవీందర్ మరియు సీనియర్ నాయకులను సన్మానించడం జరిగింది. తదనంతరం జరిగిన జిల్లా ముఖ్య పార్టీ కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు మండల అధ్యక్షులు, వివిధ మోర్చాల అధ్యక్షులు మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో జీవికే మనోహర్, జంపన సీతారామరాజు, చింతలచెరువు శ్రీనివాసరావు ..కుంజా ధర్మరావు, బాలరాజు, డాక్టర్ విజయ లక్ష్మి, పైడిపాటి రవీందర్, బాలునాయక్,గొడుగు శ్రీధర్, పసుమర్తి సతీష్, జల్లారపు శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# రైతులు నేరుగా రైతుబజార్ లో కూరగాయలు అమ్ముకునేలా చర్యలు

ఖమ్మం ప్రజా జ్యోతి

రైతులు తాము పండించిన కూరగాయలను నేరుగా రైతు బజార్ లో అమ్ముకునేందుకు వీలుగా చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.గురువారం మంత్రి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి ఖమ్మం నగరం 44వ డివిజన్ శ్రీరామ్ నగర్ లో మున్సిపల్ సాధారణ నిధులు 58.50 లక్షలతో షెడ్లు ప్లాట్ ఫాంలను నిర్మించి రైతు బజార్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ కూరగాయలు పండించే రైతులు సొంతంగా నేరుగా అమ్ముకునేందుకు సౌకర్యంగా ఉండాలని గతంలో ఏర్పాటు చేసిన రైతు బజార్ లో నేడు ఫ్లాట్ ఫాం షెడ్లు నిర్మించి ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. పేద రైతుల కోసం కలెక్టర్ మంచి హృదయంతో ఈ పనులు పూర్తి చేశారని తెలిపారు.మార్కెట్ లో పంట పండించే రైతులకు మాత్రమే స్థానం ఇవ్వాలని దళారులకు ఎట్టి పరిస్థితిలో అవకాశం ఇవ్వకూడదని ఖమ్మం చుట్టుపక్కల ఉన్న రైతులు నేరుగా వచ్చి అమ్ముకోవాలని అప్పుడు రైతులకు ఒక రూపాయి మిగలడంతో పాటు స్థానిక ప్రజలకు తాజా కూరగాయలు అందుబాటులోకి వస్తాయని అన్నారు.మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను త్వరలోనే ప్రారంభించేలా మార్కెటింగ్ శాఖ సంచాలకులకు ఆదేశాలు అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రైతుకు వచ్చే లాభాలు పెంచేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా రైతు బజార్ ప్రారంభించామని అన్నారు. రైతులు ఏ పంటలు పండించాలి ఎలా పండించాలి అనే అంశాలపై దృష్టి సారించి లాభసాటి సాగు గురించి జిల్లాలో మంత్రి ప్రత్యేక దృష్టి పెట్టారని కలెక్టర్ తెలిపారు. మధ్యవర్తులను నివారిస్తూ రైతులకు అధిక లాభం లభించేలా రైతు బజార్ లను ఏర్పాటు చేశామని 35 లక్షలతో గాంధీ చౌక్ వద్ద మరో మార్కెట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని మరో నెల రోజులలో ఆ మార్కెట్ సిద్ధం చేస్తామని అన్నారు. ఈ రైతు బజార్ వద్ద రైతులు నుంచి నేరుగా వినియోగదారులు కూరగాయలను కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.